
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

ఆదివారం 22 డిసెంబరు 2024


## ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలి

### : సి ఎస్.శాంతి కుమారి





మిగతా 4లో

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన : డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపాలిటీ కి చెందిన తన్వీర్ బేగం ఉమేర్ కు ఆస్పత్రి వైద్యుల ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారం శనివారం బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట బి.రాజు విష్ణువర్ధన్ రెడ్డి సంగ్రామ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేసు నమోదుతో చట్టంపై విశ్వాసం..

### -కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి



బెజ్జంకి,సూర్యన్యూస్: ఫార్ములఎఫ్-1కార్ రేసులో జరిగిన అక్రమాలలో కేటీఆర్ పై కేసు నమోదు అవ్వడంతో చట్టంపై రాష్ట్ర ప్రజలకు విశ్వాసం మరింత రెట్టింపు అయిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పదేళ్లు పరిపాలన సాగించిన బీఆర్ ఎస్ కు చట్టంపై అవగాహన లేదా అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు,అవినీతి ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభలో సహనం కోల్పోయి ప్రవర్తిస్తున్నారని రత్నాకర్ రెడ్డి అన్నారు.శాసనసభలో ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి కృషి చేయకుండా సభను పక్కదారి పట్టించేలా బీఆర్ఎస్ వ్యవహరించడం సభా సాంప్రదాయాలను విస్మరించడమేనని రత్నాకర్ రెడ్డి ఆరోపించారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధిని అడ్డుకోవడం మానుకొని ప్రతిపక్ష హొదాను అందించిన ప్రజల సమస్యల పరిష్కారానికి,అభివృద్ధికి సహకరించాలని రత్నాకర్ రెడ్డి కోరారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో శనివారం తెలంగాణ ప్రభుత్వం నిర్వహించు సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిధులుగా హాజరైన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అందరితో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట ఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి మరియు వివిధ మండలాల ఎమ్మార్వో లు మరియు ఉన్నతాధికారులు వారితోపాటు సామెల్ అమృత్ దేవదాస్ మరియు వివిధ గ్రామాల పాస్టర్ లు, మరియు మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ పార్టీ మండల అధ్యక్షులు తహేర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి ముంతాజ్ అర్జున్ శంకర్ ముదిరాజ్ నెహ్రూ నాయక్ కిషన్ నాయక్ కశయ్య బండారి సాయిలు జైరాజ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు






# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



మేజర్ న్యూస్,నంగునూర్: నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు టై , బెల్టులను గ్రామ యువకులు అందించారు. శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింగాభట్టు రామరాజు అధ్యక్షతన జరిగింది. కిచెన్ గార్డెన్, అందమైన చేతిరాత పుస్తకాలు, క్రీడా దుస్తులు, టై, బెల్ట్, గుర్తింపు కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడానికి గ్రామంలోని యువకులు, పూర్వ విద్యార్థుల, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల సహాయంతో అందిస్తున్నామని ఉపాధ్యాయులు తెలియజేశారు. పాఠశాలకు సహాయాన్ని అందించి ఉదారతను చాటుకున్న వెంకటాపూర్ గ్రామ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులను, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులను, గ్రామ యువకులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వెంకటాపూర్ గ్రామ ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా పాలమాకుల కెనరా బ్యాంక్ మేనేజర్ రాజు గ్రామంలోని యువకులు, ప్రజలు చేస్తున్న సేవలను అభినందించారు ప్రతి ఒక్కరు కూడా పొదుపును అలవాటు చేసుకోవాలని, అలా చేయని పక్షంలో జీవితంలో డబ్బుల విషయంలో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పొదుపు చేయడం విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, రాగుల రమేష్,రజనీకాంత్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బాల వీర హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో గల శ్రీ శివ పంచాయతన బాల వీర హనుమాన్ దేవాలయం వద్ద శని వారం అన్నదాన కార్యక్రమం ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్నటువంటి భక్తులకి భగవంతుడు సదా ఆశీస్సులు ఆయు ఆరోగ్య ఐశ్వర్యములు ఇవుగాక అని ఆలయ పూజారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం ఇచ్చారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న

### దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండలంలోని భూంపల్లి గ్రామంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ తినిపించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఐలాపురం కనకయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్ మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అబ్బుల మమ్ము గుడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి బాల్తే వెంకటేశం పాతూరి శ్రీనివాస్ గౌడ్ కడవెరుగు రవీందర్ పాపని దామోదర్ గౌడ్ వెలుపుల యాదగిరి ముదిరాజ్ ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి భూం పల్లి బీంరావు ఎదురు బాలరాజు పుల్లని ఎల్లయ్య కడవెరుగు నాగరాజు పోతారం ముత్యాలు ఎమ్మ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. కౌడిపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు పంచాయితీ కార్యదర్శి వెంకటేశం, కారోబార్ ఎల్లం ఇంటింటికి వెళ్లి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరించి మొబైల్ యాప్ నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ కలీముల్లా కొనసాగుతున్న సర్వేను కౌడిపల్లి గ్రామం తో పాటు, శేరితాండ, ధర్మసాగర్ కూడా దగ్గరుండి పరిశీలించడం జరిగింది.

## జనవరి 5న జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జె ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో నూతన సంవత్సరంలో జనవరి 5వ తేదీన జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామని, ప్రమాణ స్వీకార మహోత్సవంలో సంగారెడ్డి జిల్లాలోని ప్రజాప్రతినిధులు అధికారులు వీరశైవ లింగాయత్ సమాజం కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఆశీర్వదించాలని కోరారు. మీడియా సమావేశంలో అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, గౌరవ అధ్యక్షులు సిద్దేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, మహిళా విభాగం అధ్యక్షులు పట్లోల్ల అరుణ కార్యదర్శి గొర్రెగట్టు శారద, యువజన విభాగం అధ్యక్షులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత

### కోల సద్గుణ రవీందర్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించే ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ ఎనర్జీఎస్ మాజీ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్ కోరారు. కుకునూరుపల్లి బొబ్బాయిపల్లి గ్రామాలకు చెందిన శ్యామల 24000, వెంకటలక్ష్మి 17,500, మేకల వినిత 12000, రామ్ రెడ్డి 20000, లకు శనివారం కోల సద్గుణ రవీందర్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు సహాయ సహకారాలతో మంజూరైనట్లు తెలిపారు.

# కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె




తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు మరియు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం 12వ రోజు సమ్మె కార్యక్రమం చేపెట్టడం జరిగింది. తమ సమస్యల పరిష్కార సాధన కోసం 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు అన్నారు, చాలి చాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో గత సంవత్సరంలో దీక్షలు చేసిన సందర్భంలో ఆనాటి పిసిసి అధ్యక్షుడు గౌరవనీయులు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ వేదికగా జరుగుతున్నటువంటి దీక్ష శిబిరానికి వచ్చి మీ యొక్క సమస్య చాలా చిన్న సమస్య మరియు మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మిమ్మల్ని సచివాలయం పిలిపించి చాయ్ తాగిన సమయంలోనే మీ సమస్యను పరిష్కరిస్తారని ఆమె ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి గారి సమక్షంలో సంవత్సరం పూర్తయినా కూడా మా యొక్క సమస్యను ఇచ్చినటువంటి హామీని పరిష్కరించలేదు కనుక మా యొక్క న్యాయమైన డిమాండు వెంటనే నెరవేర్చాలని మా యొక్క రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మెకు దిగడం జరిగింది. కావున వెంటనే పరిష్కరించని యెడల మా యొక్క సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. సమ్మె చేస్తున్న సందర్భంగా సిద్దిపేట కలెక్టరేట్ ముందు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ (%లు×%) గీసిన బొమ్మలను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బాలకిషన్ జిల్లా ప్రధానకార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్ జిల్లా కోశాధికారి కరుణాకర్ రాష్ట్ర నాయకులు సురేందర్ జిల్లా నాయకులు వెంక రెడ్డి ,మహేంద్ర చారి, కృష్ణవేణి, రాజేష్ ,కనకరాజ్, వరలక్ష్మి, సావిత్రి, శేఖర్, క్రాంతి కుమార్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆహారోత్సవం కార్యక్రమం



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో భాగంగా తెలంగాణ ఆహారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దాదాపు యాభై రకాల పోషక ఆహార విలువలు గల పదార్థాలు తీసుకువచ్చి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ హెచ్.ఎం.మహమ్మద్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,వినోద,సం ధ్య,హేమలత,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



దుబ్బాక అర్సి/దుబ్బాక మేజర్ న్యూస్: మున్సిపల్ పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మహాసభల జయప్రదం కొరకు విరాళాలు సేకరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. భాస్కర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల కొరకు కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహించడం జరిగిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అనేక రకాల సమస్యలను గుర్తిస్తూ ప్రజాసంక్షేమం కోసం పనిచేసే విధంగా ప్రభుత్వాలపై ,అధికారుల పైన ఒత్తిడి తీసుకొచ్చే విధంగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న బీడీ కార్మికుల సమస్యలతో పాటు అన్ని వర్గాల కార్మికుల సమస్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారాల కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఈ మహాసభల జయప్రదం కోసం ఈ ప్రాంతంలోని ప్రజలు,శ్రేయోభిలాషులు సహాయ సహకారాలు అందించి మహాసభల జయప్రదం కోసం తోడ్పాటు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు బత్తుల రాజు మెరుగు రాజు ఎండి సాజిద్ ప్రశాంత్ మహేష్ లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐజి హాస్పిటల్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహన సదస్సు ఉచిత శిబిరం

రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ ఏఐజి హాస్పిటల వారి ఆధ్వర్యంలో తెల్లాపూర్ పురపాలక సంఘం సహకారంతో బెస్ట్ స్కానింగ్ క్యాంప ను ఉదయం 9 గంటలకు గౌరవ అడిషనల్ కలెక్టర్ బి .చంద్రశేఖర్ , మున్సిపల్ కమిషనర్.సంగారెడ్డి మరియు బాలగోని రాములు గౌడ్ వైస్ చైర్ పర్సన్ తెల్లాపూర్ గారితో కలిసి ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష మరియు అవగాహన శిబిరం, హెల్త్ క్యాంపును ప్రారంభించినారు. గౌరవ అడిషనల్ కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్సిపల్ శానిటేషన్ విభాగంలో పనిచేయుచున్న 40 సంవత్సరాల పైబడిన మహిళలకు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని, ప్రజల జీవన విధానానికి ఆరోగ్యం అనేది అతి ముఖ్యమైనదని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరడం జరిగింది సిబ్బందికి పరీక్షలు చేసిన అనంతరం . ప్రజ్ఞ చిగురుపాటి రిపోర్ట్స్ లను పరిశీలించిన తర్వాత ఎవరికైనా క్యాన్సర్ అని పరీక్షలలో తేలితే ఓసి బ్రెస్ట్ ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య సదుపాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపినారు. కార్యక్రమ నిర్వాహకులు ఏఐజి హాస్పిటల్స్ టీం మిస్టర్. అమిత్ కుమార్ చౌదరి అశోక్ ప్రధాన్, త్యాగరాజన్ మరియు అధ్యక్షుడు రమణ గార ల కోఆర్డినేషన్ తో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ సత్యనారాయణ, ఏ ఈ సాయి మౌనిక, ఆర్వో వెంకటరామయ్య, మేనేజర్ అఖిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ నవోద్ మహిళ వైద్య



సిబ్బంది,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు, కార్యక్రమం అనంతరం అడిషనల్ కలెక్టర్ బి చంద్రశేఖర్ గారు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి గారితో ఇందిరమ్మ ఇండ్ల సర్వే, మార్కెట్ పనులు, శానిటేషన్ వర్క్స్, మున్సిపల్ ఆవరణలో నిర్మింపబడుతున్న కమ్యూనిటీ ఫంక్షన్ హాల్, మహిళా శక్తి క్యాంటీన్ పనులపై సమీక్ష నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేసినారు, అభివృద్ధి పనులను వేగవంతం చేయవలసిందిగా సత్యనారాయణ మరియు మౌనిక పలు సూచనలను జారీ చేసి పట్టణ ప్రజలకు పలు సేవలను త్వరితగతిన అందించవలసిందిగా ఆదేశించడం జరిగింది.

## విజ్ఞాన భారతి పాఠశాలలో ముందస్తుగా గణిత దినోత్సవ వేడుకలు



మిర్ దొడ్డి మేజర్ న్యూస్: మండల కేంద్రము లోని విజ్ఞాన భారతి పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నేడు జరగనున్న గణిత దినోత్సవ వేడుకలను ముందస్తుగా విజ్ఞాన భారతి పాఠశాలలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము మానవ నాగరికత గణితంతో ముడిపడి ఉందని అందుకు ప్రతి ఒక్కరు గణితంలో ముందంజలో ఉండాలని పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత తెలిపారు. విజ్ఞాన భారతి పాఠశాలలో తయారుచేసిన గణిత పరిశోధనలు భవిష్యత్ తరాలకు శాస్త్రవేత్తలుగా ఎదగడంలో ఇలాంటి విద్యార్థులు ముందు ఉంటారని కొనియాడారు. విద్యార్థులు తయారుచేసిన గణిత పరిశోధనలు ఔరా అనిపించి అబ్బురపరిచారు. చిన్ననాటి నుండే విద్యార్థులను పరిశోధకులుగా ఎదగడానికి ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు కరస్పాండెంట్ సత్తు సుజాత విద్యార్థులు గణిత ప్రాజెక్టులు తయారుచేసిన వారికి బహుమతులను ప్రశంసలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మైపాల్ రెడ్డి. ఉపాధ్యాయులు ఆంజనేయులు సంపత్ బాలమని తిరుమల మంగ స్వప్న తార విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలికలో శరవేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సర్వే

దుబ్బాక అర్సి/దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలో ఇళ్ల స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏర్పాటు చేసిన కమిటీ సర్వే అత్యంత పారదర్శకంగా శరవేగంగా కొనసాగుతుందని దుబ్బాక పురపాలక కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. శనివారం దుబ్బాక పట్టణంలోని 18 వ వార్డులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇల్ల కమిటీ సర్వే ను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వరకు పురపాలికలోని 20 వార్డుల్లో దాదాపు 45% ఇళ్ల కమిటీ సర్వే పూర్తయిందన్నారు. అనంతరం 18 వ వార్డులో 40 లక్షలతో నిర్మించి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న చిల్డ్రన్స్ పార్కును పరిశీలించారు. మరో వారం రోజుల్లో చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించి చిన్నారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆయన వెంట సీనియర్ అకౌంటెంట్ అనిల్ కుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్ బిఆర్ఎస్ నాయకుడు గన్నెబూమిరెడ్డి తదితరులు ఉన్నారు.



## కాకతీయలో ముందస్తుగా గణిత దినోత్సవ వేడుకలు

### టీచర్స్ ఎం ఎల్ సి అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి: మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నేడు జరగనున్న గణిత దినోత్సవ వేడుకలను ముందస్తుగా కాకతీయ టెక్నో హైస్కూల్లో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ నియోజకవర్గం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ మానవ నాగరికత గణితంతో ముడిపడి ఉందని అందుకు ప్రతి ఒక్కరు గణితంలో ముందంజలో ఉండాలని తెలిపారు. కాకతీయలో తయారుచేసిన గణిత పరిశోధనలు భవిష్యత్ తరాలకు శాస్త్రవేత్తలుగా ఎదగడంలో ఇలాంటి విద్యార్థులు ముందు ఉంటారని కొనియాడారు. విద్యార్థులు తయారుచేసిన గణిత పరిశోధనలు ఔరా అనిపించి అబ్బురపరిచారు. చిన్ననాటి నుండే విద్యార్థులను పరిశోధకులుగా ఎదగడానికి ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 265 గణిత ప్రాజెక్టులు తయారుచేసి బహుమతులను ప్రశంసలను విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు కూలి మృతి



మిరుదొడ్డి మేజర్ న్యూస్: మండల పరిధిలోని అందె గ్రామానికి చెందిన కారడి నాగరాజ్ అనే రైతు కూలీ గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చాతిలో నొప్పి రావడంతో గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుడిని సంప్రదిస్తే పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించడంతో సిద్దిపేట దవాఖాన కి తీసుకెళ్లారు. దావఖానలో చికిత్స చేస్తున్న క్రమంలో మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. తన కూతురు నందిని తలకొరివి పట్టడం తో గ్రామ ప్రజలు కన్నీటి పర్యాంతమయ్యారు. నాగరాజుది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానవతవాదులు సహృదయం తో ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెక్కడితే గానీ డొక్కాడని స్థితిలో ఉన్న ఆ నిరుపేద కుటుంబం ఇంటి పెద్దదిక్కును కోల్పోవడంతో దుఃఖ సాగరంలో మునిగిపోయారు.

### చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని తహసిల్దార్ కు వినతి



మద్దూర్/మేజర్ న్యూస్: చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మద్దూరు మండలంలోని గాగిలాపూర్ రేబర్తి గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దూరు తహసిల్దార్ ఏజి రహీం కి శనివారం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మద్దూర్ దూల్మిట్ట చేర్యాల కొమురవెల్లి మండలాలతో చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజల సంతకాల సేకరణ చేపట్టి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, పుల్లూరి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్య మహేష్, మండల ప్రధాన కార్యదర్శి ఒగ్గు రమేష్, నాయకులు కరెడ్ల రఘునందన్ రెడ్డి, గాగిలాపూర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మేక మల్లయ్య, కార్యదర్శి చింతల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బండి గణేష్, శ్రీరాముల వెంకటేష్, ఏలూరి భాను చందర్, శివ, శివరాత్రి రాజు, బియ్య బాపురాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలి : సి ఎస్,శాంతి కుమారి




కౌడిపల్లి మేజర్ న్యూస్: ఈ నెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికి లో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి హాజరుకానున్నారని పర్యటన కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సిఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,వివిధ శాఖల అధికారులకు తెలిపారు.శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో మాట్లాడారు.ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన లో ఏలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన మధ్యాహ్నం 2:15 నుంచి 4:15 వరకు రెండు గంటల పాటు మెదక్ జిల్లాలో ఉంటుందని, ఈ కార్యక్రమానికి పోలీసు, వైద్య ,ఆర్ అండ్ బి, ఇతర శాఖల సమన్వయంతో పని పనిచేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,డయాస్ ను అలంకరిస్తామన్నమని, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతారని, అత్యవసర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ సి స్ శాంతి కుమారి కి వివరించారు. జిల్లా ఎస్ ,పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీ స్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా



అధికారులకు సూచనలు ఇస్తున్న సిఎస్ శాంతి కుమారి

సిఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్సు వీక్షిస్తున్న జిల్లా అధికారులు

# పంచాయతీ కార్యదర్శిపై చర్యలకు డిమాండ్

## సూపర్డెంట్ కు రాళ్లకత్వ గ్రామస్తుల ఫిర్యాదు



జిన్నారం మేజర్ న్యూస్:పంచాయతీ కార్యదర్శి తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాళ్లకత్వ గ్రామస్తులు మండల అభివృద్ధి అధికారులకు ఫిర్యాదు చేశారు.జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలోని సర్వేనెంబర్ 286 ప్రభుత్వ భూముల్లో గత కొన్ని రోజుల క్రితం లావణ్య ప్రసాద్ రాజ్ మహి కన్స్ట్రక్షన్ యజమానులకు క్రషర్ నిర్మాణ పనులకు సంబంధించిన అనుమతులు ఇచ్చారా అని సమాచార చట్టం కింద పూర్తి వివరాలను అడగగా పంచాయతీ కార్యదర్శి మా దృష్టికి ఎటువంటి సమాచారం లేదని వెల్లడించారు. ఈ వ్యవహారంపై గ్రామపంచాయతీ నుంచి రాతపూర్వకంగా పేర్కొన్నారు. హైకోర్టులో కేసు నడుస్తున్న వ్యవహారంపై సదరు పంచాయతీ కార్యదర్శి ఎన్వోసీ ఎలా ఇస్తారని గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు. పంచాయితీ కార్యదర్శి తీరుపై విచారణ జరిపి తగు విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మండల పరిషత్ అధికారులను విజ్ఞప్తి చేశారు. సమయపాలన పాటించని కార్యదర్శి పై జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల సూపరిండెంట్ రఘు, రాళ్లకత్వ గ్రామస్తులు , యువకులు పాల్గొన్నారు.

# సైన్స్ ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయిలో సైన్స్ సెమినార్

## ఉపాధ్యాయులు తమ సెమినార్ పత్రాలు అందజేయాలి :జిల్లా విద్యాధికారి-శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట:మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర విద్య,వైజ్ఞానిక శిక్షణ,పరిశోధన సంస్థ ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో మన ప్రపంచంలో సైన్స్ అనే అంశంపై సైన్స్ సెమినార్ ను ఉపాధ్యాయ అధ్యాపకులు,ఉపాధ్యాయులకు నిర్వహించనుందని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం పత్రికా ప్రకటన ద్వారా వారు వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు సంభందించిన థీమ్.మన ప్రపంచంలో సైన్స్, ఉప థీమ్లు:సైన్స్ యొక్క బోధనా సాధనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క చర్య లేదా ప్రభావం,ఎకోలాజికల్ బ్యాలెన్స్: స్కూల్స్లో సస్టైనబుల్ ఎకో సిస్టమ్ మేనేజ్మెంట్ కోసం వ్యూహాలు.విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆహార విద్య:ఉపాధ్యాయుల పాత్ర.సైన్స్ లో విద్య ప్రమాణాలను మెరుగుపరచడానికి శాస్త్రీయ మార్గాలు.హెూమ్:కెమిస్ట్రీ నేర్చుకునే సాధనాలు.కొత్త కొత్త బోధనా పద్ధతులతో వినూత్న బోధనా విధానాలు అన్ని తెలుపుతూ పై అంశాలపైరాష్ట్ర స్థాయి సెమినార్ కోసం సైన్స్ ఎడ్యుకేషన్తో అనుబంధించబడిన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ అధ్యాపకులు,ఇతర క్షేత్రస్థాయి కార్యదర్శులు,ఎన్ జీ ఓల నుండి సెమినార్ పత్రాలు ఆహ్వానించారు.జనవరి 20-2025 సెమినార్ పత్రాలు అందజేయుటకు చివరి తేదీ అని తెలిపారు.కావున జిల్లాలోని అన్ని మండల విద్యాధికారులు,అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ఉపాధ్యాయులకు ఈ సమాచారం చేరవేసి గడువులోపు రాష్ట్ర సైన్స్ సెమినార్ లో తప్పక పాల్గొనేలా ప్రోత్సహించాలని పాల్గొనే సైన్స్ ఉపాధ్యాయులు సెమినార్ పేపర్లను తయారు చేసి రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించేలా ప్రోత్సహించాలని కోరారు.నిర్ణీత గడువులోపు నిర్ణీత ఫార్మాట్లో మెయిల్:%స్త్రంఎవతీంవఎఱఱుఖతీఏస్త్రమ్ఖఱశ్రీ.ఎశీఎ % ద్వారా తమ పత్రాలను పంపాలని జిల్లా విద్యాధికారి తెలియచేశారు.పూర్తి వివరాలకై జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ ను 9849699382 పై నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# మల్లన్న స్వామినీ దర్శించుకొని జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ మార్డి గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా జరుగుతున్న మల్లన్న స్వామి జాతర కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, గ్రామపార్టీ అధ్యక్షులు జనార్ధన్ మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ నాయకులు సుధాకర్, చెన్న రెడ్డి, అంబయ్య, గుర్రపు సాయిలు, సామ్ దాస్, కరణం రాజు, సాయి గౌంద, లక్ష్మగౌంద, విటల్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసేది ఎప్పడు ఎమ్మార్సీ తాళాలు తీసేది ఎప్పుడు

## మూతపడ్డ మండల విద్యా వనరుల కేంద్రం



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తమ యొక్క ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని సమ్మె చేయడం జరుగుతుంది. సమ్మెలో భాగంగా జి ఓ కాపీ వచ్చేవరకు విధుల్లో చేరేది లేదని మండల విద్యా వనరుల కేంద్రానికి తాళం వేసి 13 రోజులుగా పూర్తి స్థాయిలో సమ్మెకు దిగారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలని కొల్చారం మండల విద్యావనల కేంద్రంలోని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని , గౌరవ ముఖ్యమంత్రి వెంటనే చొరువ తీసుకొని మా బతుకుల్లో మరియు మా జీవితాల్లో వెలుగు నింపుతాడని ఆశిస్తున్నామని వారు అన్నారు. అంతేకాకుండా వీరికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు మద్దతుగా నిలిచాయి. జిల్లా స్థాయిలో జరుగుతున్న నిరవేదిక సమ్మెలో భాగంగా కొల్చారం మండలం కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బెజ్జంకి,సూర్య న్యూస్: మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఎన్ఎంఆర్ఈజీ ఎస్ పథకం కింద రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.యూత్ మండలాధ్యక్షుడు కర్రావుల సందీప్,పంచాయతీ కార్యదర్శి రమేష్,నాయకులు కనగండ్ల చంద్రయ్య,గాజ శ్రీనివాస్,మాచం శంకర్,పోచయ్య,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలి



**: మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి**

**- ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ నాయకుల ఓపెన్ సవాల్**

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు చర్చకు సిద్ధమేనా అంటూ బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఓపెన్ సవాల్ విసిరారు. శనివారం బొల్లారంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆయన ప్రెస్ మీట్లో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ఇటీవల ప్రెస్ మీట్ పెట్టి చేస్తున్న వ్యాఖ్యలను బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తిప్పికొట్టే ప్రయత్నం చేశారు.మున్సిపాలిటీలో హరితహారం మొక్కలు ఎక్కడ నాటారని ప్రశ్నించారు. ఎంతమందికి పెన్షన్లు, రేషన్ కార్డులు అందించారని చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే జరుగుతున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయి సంవత్సరం గడిచిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు అదే భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలుసుకోవాలన్నారు. అధికారం కోసమే రాజకీయాలు చేసే నాయకులని మండిపడ్డారు. అందుకోసం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో మారడం స్థానిక నాయకులకు అలవాటేనన్నారు. ఇక మీ పప్పులు ఉడకవని హెచ్చరించారు. మూడో వార్డులో ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పాలని కౌన్సిలర్ను డిమాండ్ చేశారు. వార్డులోని సమస్యలు కళ్ళకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అస్తవ్యస్తంగా ప్రణాళిక లేకుండా రోడ్లను తవ్వి ఇష్టారాజ్యంగా వేస్తున్నారని ఎద్దేవా చేశారు. మున్సిపల్ అభివృద్ధిపై దమ్ముంటే రేపు ఉదయం తొమ్మిది గంటలకు పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట గాంధీ చౌరస్తాలో చర్చకు రావాలని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. అనంతరం కౌన్సిలర్లు, మున్సిపల్ నాయకులు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాల క్రితం ఏర్పడిన బీసీ కాలనీలో ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేదని స్పష్టం చేశారు. పది సంవత్సరాలుగా అభివృద్ధిలో ఉన్న పాలకులు వార్డు అభివృద్ధిపై దృష్టి పెట్టక పక్షపాత ధోరణి అవలంబించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటివరకు మిషన్ భగీరథ పైప్లైన్ కనెక్షన్లు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. సమస్యల నిలయాలుగా ప్రతి కాలనీ లో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. వీటికి బాధ్యులు ఎవరని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, గాంధీ నగర్, పోచమబస్తీ, జ్యోతి నగర్ కాలనీలలో మౌలిక వసతుల ఏర్పాటులో మున్సిపల్ పాలకవర్గం చిన్న చూపు చూసిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. పాలకవర్గం అవలంబిస్తున్న తీరుపై ప్రజలు సరైన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహారాజు, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు, నాయకులు పి.లక్ష్మా రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, చక్రపాణి, రవీందర్ రెడ్డి, శేఖర్, యువజన నాయకులు అబ్దుల్ బషీర్, ఇమ్రాన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓక్లె ఇంటర్నేషనల్ స్కూల్లో గణిత దినోత్సవం

చేర్యాల/మేజర్ న్యూస్: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని ఓక్లె ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రియాంక రెడ్డి ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేర్యాల ఎస్సై నీరేష్ ముఖ్య అతిథిగా హాజరై గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులను ఎస్సై నిరేశ్ పరిశీలించారు. సందర్భంగా ఎస్సై నిరేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది విద్యార్థులకు కీలకమైందని అన్నారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు ఒక గోల్ ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ అతి చిన్న వయసులోనే ప్రపంచానికి గొప్పనైనటువంటి గణిత శాస్త్రాన్ని అందించిన ప్రముఖ శాస్త్రవేత్త అని అన్నారు. విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు అలవాటు పడకుండా మంచి ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో ప్రాజెక్టులో పాల్గొని బెస్ట్ ప్రాజెక్ట్ ప్రదర్శించిన విద్యార్థులకు అప్రిసేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ



కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం యాదగిరి, వైవి రావు, ప్రిన్సిపాల్ ప్రియాంక రెడ్డి వైస్ ప్రిన్సిపల్ శివరాణి పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు ఉచితంగా ఆన్లైన్ సేవలు అందిస్తాం

**ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన ఆర్కే ఫౌండేషన్ సిటిజన్ ఫ్రీ ఆన్లైన్ సపోర్ట్ సర్వీసెస్ కార్యక్రమాన్ని 22, 23 తేదీల్లో జిఎంఆర్ కాలనీ న్యూ బస్ స్టాప్ వద్ద నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ దండ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు ఉచితంగా ఆన్లైన్ సేవలను అందిస్తామన్నారు. ఆధార్ కార్డు , పాన్ కార్డు , ఓటర్ ఐడి కార్డు , ఆరోగ్య బీమా కార్డు , లేబర్ ప్రమాద బీమా కార్డ్ , రేషన్ కార్డు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# వార్డులను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. శనివారం 9వ వార్డు కేబీఆర్ కాలనీలో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మున్సిపల్ సాధారణ నిధులతో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, కౌన్సిలర్ బీరప్ప యాదవ్ , ఏఈ కిష్టయ్య , కాలనీవాసులు జనార్ధన్ , రవి , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

- విద్యార్థులు యువత మత్తు పదార్థాల వైపు వెళ్లొద్దు జీవితం నాశనం చేసుకోవద్దు
- మత్తుకు అలవాటు పడిన వారి జీవితాలు నాశనమై చనిపోయిన వారు చాలామంది ఉన్నారు
- గంజాయి ఇతర మత్తుపదార్థాలతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ
- సరదా గురించి జీవితాలు నాశనం చేసుకోవద్దు : గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా




గజ్వేల్ మేజర్ న్యూస్: ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ గోపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా గజ్వేల్ సిఐ సైదా, మోటివేషన్ స్పీకర్ నళిని, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న విద్యార్థులు వారి భవిష్యత్తుని వ్యసనాల పేరిట నాశనం చేసుకుంటున్నరని అన్నారు. ఇలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్యార్థులు ఉన్నత శిఖరాలు తమ చదువులు కొనసాగించాలని, వారి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు, మత్తు పదార్థాల పేరిట వ్యాపారాలు చేసే వారిపై , దాన్ని తీసుకున్న విద్యార్థులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతయని సిఐ సైదా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో డ్రగ్స్ వినియోగ విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి. మాదకద్రవ్యాల వినియోగం పై ప్రాథమిక నివారణ చాలా ముఖ్యమని, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో, మరియు పదార్థ వినియోగాన్ని నిరోధించడంలో పాఠశాల సిబ్బంది మరియు సంఘాలు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. పిల్లలను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుండి దూరం చేయడానికి మరియు పాఠశాలలు, విద్యా మరియు పిల్లల సంరక్షణ సంస్థల పరిసర ప్రాంతాలలో సమయానుకూలమైన చర్యల ద్వారా మాదకద్రవ్యాల విక్రయాలను నివారించాలని అన్నారు. పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధ మందులు, పదార్థాలు మరియు ఇతర రకాల వస్తువులు విద్యా సంస్థల్లో చేరకుండా నిరోధించాలన్నారు, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అమ్మకాలు నిషేధించబడటం మరియు పాఠశాలలు,విద్యా సంస్థలలో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి మరింత అప్రమత్తంగా ఉండేలా విద్యార్థులను చైతన్యపరచాలి అన్నారు, డ్రగ్స్ మరియు మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క ముప్పును అరికట్టలాన్నారు, మాదకద్రవ్యాలు మరియు ఆల్కహాల్ వినియోగం సమస్యల నుండి విద్యార్థులను రక్షించుకునే బాధ్యత మన అందరిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ టీచర్స్, వైస్ ప్రెసిడెంట్ వినోద్, జనరల్ సెక్రెటరీ కరుణాకర్, కోశాధికారి స్వామి, సెక్రెటరీ వెంకట్, విజయ్,నరేష్ ,సుధాకర్ సభ్యులు రవి. సాయిబాబా, లక్ష్మణ్ ,విజయ్ రాజు, కోటేష్ ,అశోక్ , తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలంలోని విద్య వైద్యం పేదలకు వరం లాంటివి దీనిపైన రాజకీయం చేయకూడదు. గత పాలకులు సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో చెక్కుల పంపిణీ మంజూరు విషయంలో రాజకీయాలు చేశారని చెక్కులు మంజూరైన నేటికీ లబ్ధిదారులకు అందలేదఅని పక్కనే ఉన్న హరీష్ రావు ఆఫీసులో గత సంవత్సరం వచ్చిన చెక్కులను ఇతరుల పేరుపై బ్యాంకులో వేసి లక్షల్లో మోసానికి పాల్పడ్డారు. ఈరోజు ఒకరోజు మీడియాలో వచ్చి అందరు మర్చిపోయారా చేశారు. పేదలు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకుంటారు వారిని మోసం చేయడం అంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అర్హులైన అందరూ సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రతి ఒక్క అర్హునికి సీఎంఆర్ ఇస్తుందని ఈరోజు చేర్యాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. బచ్చన్నపేట చేర్యాల మద్దూరు కొమురవెల్లి దూల్మిట్ట ఐదు మండలాల చెక్కులు ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామమార్కెట్ కమిటీ చైర్మన్ బానుకా శివరాజ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి చేర్యాల మండలాధ్యక్షుడు కొమ్మురవి మాహాదేవుని శ్రీనివాస్ నూకల బాల్రెడ్డి మండల అధ్యక్షుల సాయిలు మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి చేర్యాల మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బందిగ రాకేష్ అందే నాని బాబు కర్కా సంతోష్ రెడ్డి భూమని బాలరాజు చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు దాసరి శ్రీకాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాను కనకయ్య కుమార్ మహేష్ మహేందర్ రెడ్డి జంగిటివిద్యనాథ్ మహిళా కాంగ్రెస్ నాయకులు సందిటి లక్ష్మి రెడ్డి చల్ల లత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పోటీ తత్వం, సుజనాత్మకత, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించాలి

### ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు : జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి



చేర్యాల మేజర్ న్యూస్.: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆదర్శ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జె బిక్షం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డీఈవో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముస్తాల మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో డిఇఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సుజనాత్మకత, పోటీ తత్వాన్ని పెంపొందించాలని అన్నారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆయన సేవలను కొనియాడారు. క్విజ్ పోటీలో గెలుపొందిన ప్రథమ బహుమతి గెల్చుకున్న జిల్లా పరిషత్ సెకండరీ గుర్జ కుంట హై స్కూల్, ద్వితీయ బహుమతి సాధించిన జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్ అర్జున్ పట్లను, తృతీయ బహుమతిని సాధించిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు ముస్తాల,తాడూర్, ప్రోత్సాహక బహుమతి ఆకునూరు పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించిన అమీషాపై చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ జిల్లా నాయకులు నరసింహారెడ్డి

కొండాపూర్ మేజర్ న్యూస్ :పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ను హెూం మంత్రి అమిత్ షా కించపరచడం దేశానికే సిగ్గు చేటు జిల్లా కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి అన్నారు .పార్లమెంట్లో రాహుల్ గాంధీ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా బే షరతుగా క్షమాపణలు చెప్పాలని ప్రశ్నిస్తే బిజెపి ఎంపీలు ఆయన ను అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నరూ. దేశంలో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉన్నారంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రపంచమంతా అంబేద్కర్ను ప్రపంచ మేధావి అని కొనియాడుతుంటే బిజెపి నాయకులు ఆయనను అవమానిస్తున్నారని తెలిపారు దళితున్ని ఏఐసీసీ జాతీయ అధ్యక్షున్ని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు అమిత్ షా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టి బిజెపి నాయకులకు తగిన బుద్ధి చెప్తామని నరసింహారెడ్డి తెలిపారు



## మంజీరా విద్యాలయంలో శ్రీనివాస రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు




రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శ్రీనివాస రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 22ను నేషనల్ మ్యాథమెటిక్స్ డేగ నిర్వహించుకుంటామని రామానుజన్ తమిళనాడులో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు .ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు 80 గణిత ప్రాజెక్టులను తయారు చేసుకోవడం జరిగింది. అందులో పైథాగరస్ తీరం , వివిధ ఆకృతులు ,రకరకాల వాచ్లు, క్యాలెండర్లు ముందు తర్వాత వచ్చే నంబర్లు, ఇలాంటివి ఎన్నో తయారు చేశారు. అనేక స్కిట్లు కూడా చేశారు. రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకృతిలో కూర్చోవడం జరిగింది .కొంతమంది విద్యార్థిని విద్యార్థులు ఒకటి నుంచి పది అంకెల వరకు వచ్చేట్లు నృత్యంతో చూపరు లను ఆకట్టుకోవడం జరిగింది .విద్యార్థులు గణిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం ఏ విధంగా ఉపయోగపడుతుందో చక్కగా వివరించారు. గణితం పుట్టినిల్లు లాంటిది. గణితం లేకపోతే మానవ జీవితం లేదు. ఎక్కడికి వెళ్లాలన్న ఏ సమయానికి వెళ్లాలి, ఎంత సమయంలో చేరుకోగలిగం అనేవి గణించాలన్న , ఎన్ని సంవత్సరాలు జీవించారు ,ఇలాంటివి గణించాలన్న గణితం అవసరమే. ఏ వస్తువు తీసుకున్న ఎంత ఖరీదు ఏ వస్తువును ఏ విధంగా కొలుస్తారు కిలోల ,డజన్ల, లీటర్ల అనేది గణితం పైనే ఆధారపడి ఉన్నాయి. ప్రయాణంలో కూడా ఎంత దూరం ప్రయాణం చేసాము ఎన్ని కిలోమీటర్లు అనేది గణితం పైనే ఆధారపడింది .మానవ జీవితం వాస్తు, పంచాంగం శాస్త్రాలు ఘనలపైనే ఆధారపడి ఉన్నాయి .జ్యోతి శాస్త్ర ము ఘనలు గణితం పైనే ఆధారపడి ఉన్నాయి. విద్యార్థులు గణితం అంటే గుబులు పడకుండా చేస్తే రోజు అభ్యసనం చేస్తే త్వరగా చేయగలుగుతారు. పైథాగరస్, బ్రహ్మపుత్రుడు, భాస్కరుడు ఇలాంటి వాళ్ళు ఎన్నో సిద్ధాంతాలను కనుగొనడం జరిగింది. శకుంతలా దేవి ఏది అడిగినా నిమిషాలలో సెకండ్లలో కంప్యూటర్ కంటే వేగంగా చెప్పగలిగే సామర్థ్యం కలిగిన వ్యక్తి ఇలాంటివి శాస్త్రవేత్తలకు సాధ్యమైనప్పుడు నేటి తరానికి కూడా ఇంకా ఎన్నో ఎన్నో వీలు సాధించగలరని అలాంటి వాళ్ళని ఆదర్శంగా తీసుకోవాలని ఇలాంటి వాళ్ళ జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది .ఈ కార్యక్రమంలో మంజీరా విద్యాలయం కరస్పాండెటు జితేందర్ రెడ్డి వాసవి ప్రిన్సిపల్ సురేష్, జయప్రకాష్ ,శ్రీలత మౌనిక ,స్రవంతి, శ్యామల పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసిన బి జె పి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుభాష్ రెడ్డి



దుబ్బాక అర్బ/దుబ్బాక మేజర్ న్యూస్ : మెదక్ ఎంపీ రఘునందన్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధ్యక్షులు సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక మున్సిపాలిటీ లోని 40వ బూత్ అధ్యక్షునిగా పెంటం కిషన్ ను. ఎన్నికల అధికారి శ్రీకాంత్ యాదవ్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో ప్రధాన కార్యదర్శి గా బద్దిపడగ గణేష్ రెడ్డి ఉపాధ్యక్షులు గా జొరిగెల రాజేష్ ను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో బీజేపీ నాయకులు కారంకంటి రాజు పెంటం రమేష్ పెంటం కృష్ణ కారంకంటి స్వామి కారంకంటి వెంకటేష్, పెంటం మహేష్ పెంటం స్వామి కారంకంటి శ్రీధర్ మల్లుగాగారి రమణ రెడ్డి రమణ రెడ్డి బద్దిపడగ సాగర్ రెడ్డి పెంటం విమల పెంటం మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాగణపతి హెూమం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని శనివారం అయ్యప్ప మాలధారణ స్వాములు 41రోజులు పూర్తి చేసుకొని అయ్యప్ప సేవా సమితి స్వాముల ఆధ్వర్యంలో మహా గణపతి హెూమ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు అనంతరం అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇరుముడి శోభాయాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాంపూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆహారోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలం పరిధిలోని రాంపూర్ గ్రామంలోని శనివారం జరిగిన తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయల సమావేశంలో తెలంగాణ ఆహార ఉత్సవం ఘనంగా నిర్వహించడం తో పాటు పోషకాహారం యొక్క విలువను తెలియజేసే విధంగా ఉంది అని మండల విద్యాధికారి యాదగిరి అన్నారు. పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి మాట్లాడుతూ బయట తినే చిరుతిళ్లు ఆరోగ్యానికి హానికరమని, సాంప్రదాయ పంటలతో తయారుచేసిన ఆహార పదార్థాలలో సూక్ష్మ పోషకాలు మెండుగా ఉండటం వల్ల పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి అని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఆహారోత్సవం సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు సర్వపిండి, మలీదా, మక్కరొట్టెలు, పులిహెూర, రవ్వలడ్డూలు, సేమియా, కీర్, డబల్ కా మీటా, బజ్జీలు, మిర్చీలు, పకోడి, చద్దన్నం, పాయసం, పూరీలు, చపాతీలు, చికెన్ బిర్యాణీ, బగారా, పప్పుచారు తదితర ఆహార పదార్థాలను వండుకొని వచ్చి పిల్లలందరికి వడ్డించారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి ఇందిర మండల మాజీ కోఆప్షన్ నెంబర్ గౌస్ పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్లా తల్లిదండ్రులు రాజు, శంకర్, బాలరాజు, వెంకట స్వామి గౌడ్, కవిత, సృజన, హమీద, నజియా తదితర 48 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించాలి

## దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు కర్ణంపల్లి రమేష్ గౌడ్



దుబ్బాక ఆర్సి. సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే సొంత ఇంటి కల సాకారం అవుతుందని దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణంపల్లి రమేష్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సర్వే కార్యక్రమం మండలంలో ముమ్మరంగా కొనసాగుతుందన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేట 8వ వార్డులో శనివారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సర్వే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణంపల్లి రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆదేశాల మేరకు పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా ప్రజా పాలన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలను సేకరించి అన్లైన్ ద్వారా నిర్ధారిత మొబైల్ యాప్లో నమోదు చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణితంలో శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

## :ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి.సునిత



సిద్దిపేట:మేజర్ న్యూస్:భారతదేశ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ,పీ.జీ కళాశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్.జి.సునీత గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు.భారత దేశంలో ముఖ్యంగా ప్రాచీన కాలం నుండి గణితంలో నిష్ణాతులైన వారిలో శ్రీనివాస రామానుజన్ ముఖ్యులని ఆయన చిన్న వయసులోనే గణిత శాస్త్రంపై ఉన్న మక్కువతో పరిశోధన చేసి అనేక సిద్ధాంతాలను భావి తరాలకు అందించారని తెలిపారు.నేటితరం విద్యార్థినీ,విద్యార్థులు గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ఆ దిశగా కృషి చేయాలని సూచించారు.గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.పవన్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆయనను చూడడానికి తన గురువు ప్రొఫెసర్ హార్డ్ వచ్చిన టాక్సీ నెంబర్ 1729 ని చూడగానే దాని ప్రాముఖ్యతను శ్రీనివాస రామానుజన్ చెప్పారని అనారోగ్యంతో ఉన్నప్పుడు కూడా తన ఆలోచనలు తన మేధస్సు గణిత పరిశోధనకు వినియోగించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి,ఐ క్యూ ఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.మధుసూదన్,టీఎస్కేసి కో ఆర్డినేటర్,ఆంగ్ల శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఉమా మహేశ్వరి,గణితశాస్త్ర విభాగం అధ్యాపకులు ఎం.రాధిక,డాక్టర్.వై.ఎల్.ఎన్.రెడ్డి, డాక్టర్.కే.దీపిక,డాక్టర్.డి. సంగీత,రమ్య తదితర అధ్యాపకులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: పిల్లలు ఎదుగుతున్న దశలో పౌష్టిక విలువలతో కూడిన పౌష్టికాహారం అందించడం చాలా ముఖ్యమని దూల్మిట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం దూల్మిట్ట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రతినెల నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి అధ్యక్షతనగా తెలంగాణ ఆహారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు శరీరానికి పిండి పదార్థములు మాంసకృతులు ఖనిజ లవణాలు లాంటి విటమిన్స్ అవసరమని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు స్వయంగా తయారుచేసిన నువ్వుల కాజు లడ్డు పల్లి పట్టి మిక్స్ వెజిటేబుల్ రైస్ సర్వపిండి తదితర పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు చిలక వెంకటయ్య కక్కర్ల నాగరాజు శ్రీనివాస్ రెడ్డి రాజిరెడ్డి భాస్కర్ రాములు సురేందర్ రెడ్డి నరేష్ సతీష్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ పాఠశాలలో సుస్థిర అభివృద్ధి కోసం అవగాహన కార్యక్రమం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యం' కోసం కార్యక్రమం నిర్వహించారు. 2015లో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలన్నీ స్థిరమైన అభివృద్ధి కోసం పేదరికం నిర్మూలించడం, అసమానతలు తగ్గించడం, పర్యావరణాన్ని రక్షించడం లక్ష్యంగా పెట్టుకుని 2030 నాటికి వాటిని సాధించడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయి. మన వంతు ప్రయత్నంగా భావించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల చైర్మన్ ఆంథోనీ రెడ్డి విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఈ లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని, అందుకోసం మనం విద్యార్థులను ప్రోత్సహించాలని, అప్పుడే పిల్లల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈదర ఇన్నారెడ్డి మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకుంటూ దేశ అభివృద్ధి కోసం ఉత్తమ పౌరులుగా ఎదగాలని



విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లలు చేసిన చక్కని ప్రాజెక్టులను, సాంస్కృతిక కార్యక్రమాలను చూసి హర్షధ్వానాలతో అభినందించారు. తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృషి, ప్రోత్సాహం అనిర్వచనీయం. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ పాఠశాల ప్రిన్సిపల్ & కరస్పాండెంట్ రవి కుమార్ రెడ్డి, లీడ్ అకాడమీ ఎక్సలెంట్ మేనేజర్ వరలక్ష్మి, సందీప్, ముని, ULIPSU- PSM మధులత, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖాధ్యక్షుడు వేముల ప్రసాద్ రావు కుమారుని వివాహానికి మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,లింగాల లక్ష్మణ్,బోయినపల్లి శ్రీనివాసరావు,కనగండ్ల తిరుపతి,రావుల రామకృష్ణ రెడ్డి,ఏల శేఖర్ బాబు,ముక్కీస తిరుపతిరెడ్డి,యేసు రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి మండల ఎంఈఓ యాదగిరి,ఆర్ ఐ తి, ప్ర ధా నో పా ధ్యా య ు ు రా ల ు జ్ఞానమాల,ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ డే పరికరాల ప్రదర్శనను తిలకించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ప్రాధాన్యం

## రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్



రామాయంపేట మేజర్ న్యూస్: ఆత్మరక్షణ, ఆరోగ్యానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని రామయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ అన్నారు. శనివారం రామాయంపేట జూనియర్ కళాశాల మైదానంలో కరాటే మాస్టర్ రామకృష్ణ తోపాటు కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని ఆయన సూచించారు. కేవలం ఆత్మరక్షణ కాకుండా ఆరోగ్యానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దీనివల్ల ఆత్మస్థైర్యం కూడా మెరుగుపడుతుందని విద్యార్థి దశ నుండి ఈ విద్య నేర్చుకుంటే మరింత చు-రుకుగా కావడంతోపాటు ఉన్నత స్థానంలో ఉండడానికి దోహదపడుతుందన్నారు.ద

# స్కూల్ విద్యార్థుల తో వెట్టి చాకిరి



కొల్చారం మేజర్ న్యూస్. మెదక్ జిల్లా కొల్చారంలో ఉన్నటువంటి గురుకుల సాంఘిక పాఠశాలకు రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ శర్మ ఆదివారం వస్తున్నారు మెదక్ లోగల చర్చికి మరియు పాపన్నపేట మండలం ప్రసిద్ధ ఏడుపాయల వనదుర్గ ఆలయానికి పీఎం రేవంత్ రెడ్డి 25 న బుధవారం వస్తున్న సందర్భంగా కొల్చారం లోని గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల చేత బల్లలు మోవిస్తున్నారు దీంతోపాటు స్కూల్ మెయిన్ గేట్ ఆవరణలో పిల్లల చేత పెయింటింగ్ పనులు చేయించారు ఈ పనులు చూసిన తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాల్సిన పిల్లలను వెట్టి చాకిరి చేయించడం పిల్లల తల్లిదండ్రులు తప్పుపట్టారు

# అంబేద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందే - టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## - జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో భారీ ర్యాలీ




సంగారెడ్డి మేజర్ న్యూస్ : అంబేద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందే అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కు అపూర్వమైన గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంబేద్కర్ ను గొప్ప మేధావిగా గుర్తిస్తే ఇప్పుడు బీజేపీ అవమాన పరుస్తుంది. అంబేద్కర్ ను తలచుకోవడం ఈ దేశ ప్రజల బాధ్యత, అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ అయిందని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనడం అత్యంత బాధ్యత రహిత్యం అని అన్నారు. దేశానికి స్వాతంత్రము వచ్చిన సమయంలో



దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి అంబేద్కర్. ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారి భవిష్యత్ కు బాటలు వేసేందుకు సమాన హక్కులు కల్పించాలని ఎంతో కృషి చేసారు. ఈ రోజు మోడీ, అమిత్ షా లు ప్రధానిగా, హెూమ్ శాఖ మంత్రిగా పని చేస్తున్నారంటే అది ఆ దేవుడి దయ వల్లనే. అంబేద్కర్ జపం కాదు దేవుడి జపం చేసుకొమ్మని అమిత్ షా అనడం బీజేపీ అహంకారపు రాజకీయాలకు పరాకాష్ట. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసి నియంతృత్వ రాజకీయాలు చేయాలని చూస్తూన్నది. అంబేద్కర్, నెహ్రూ, మహాత్మా గాంధీ ల చరిత్రను, వారి త్యాగాలను నేటి తరానికి తెలియకుండా చేయాలని, చరిత్రను మార్చేసి కుట్ర చేస్తున్నారు. ఈ విషయంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు. భారత్ జోడో, భారత్ న్యాయ యాత్రల పేరుతో రాహుల్ గాంధీ వేలాది కిలో మీటర్లు పాదయాత్రలు చేసి రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగ విలువల గురించి చెప్పారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం గురించి అంబేద్కర్ గురించి ప్రజలకు వివరిస్తుంటే బీజేపీ భయపడుతుంది. అందుకే బీజేపీ రాహుల్ గాంధీని అడ్డుకొని అణచివేసే కుట్ర చేస్తుంది. అందుకే బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా దుర్భాషలాడరు. అంబేద్కర్ ను




గౌరవించుకోవడం మన సాంప్రదాయం, మన విధి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అంబేత్కర్ ను రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రదర్శిస్తుంటే బీజేపీ ఎందుకు భయపడుతుంది అని ప్రశ్నించారు. బీజేపీ అంబేద్కర్ ను అవమాన పరచడమే కాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే విదంగా మాట్లాడుతుంది. అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమాన పరిచిందని అంటున్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, ఆయనకు ఉన్న ప్రపంచ జ్ఞానాన్ని గుర్తించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అందుకే అంబేద్కర్ మొదటి పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీపై పోటీ చేసి ఓటమిపాలైన కూడా ఆయనను మొదటి కేంద్ర మంత్రి వర్గంలో న్యాయ శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చి ఆయనను ఏంతో గౌరవించింది. రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలు కూడా అంబేద్కర్ కు అప్పగించి, ఈ దేశ నిర్మాణానికి సంబంధించి గొప్ప పనిని అంబేద్కర్ కు అప్పగించి ఎంతో గౌరవించింది కాంగ్రెస్ అని అన్నారు. అంబేద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందే అని అందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తోంటే పార్లమెంట్ సాక్షిగా ఆయన పై బీజేపీ నాయకులు బౌతిక దాడులు చేయడం హేయమైన చర్య. దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ దేశం ఉన్నంత కాలం, ఈ రాజ్యాంగం ఉన్నంత కాలం దేశ ప్రజల గుండెల్లో అంబేద్కర్ చిరస్థాయిగా ఉంటారు. రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేశం యావత్తు అండగా ఉంటుంది.

# గజ్వేల్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్

## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఫ్లాగ్ మార్చ్



గజ్వేల్ మేజర్ న్యూస్: భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మరియు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ సమస్య యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. పోలీస్ కమిషనర్ మేడం గారి ఆదేశానుసారం ఈరోజు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూలి భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి నిర్వహించడం ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు.గజ్వేల్ పోలీస్ స్టేషన్ నుండి ఇందిరా పార్క్ చౌరస్తా, కోట మైసమ్మ, పిడిచేడు రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ ఎస్ఐలు యాదవ రెడ్డి, శంకర్, ఆర్ఎఎఫ్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది 84 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

# ఆత్మహత్య



గజ్వేల్ మేజర్ న్యూస్: ములుగు మండల్ బైలంపూర్ గ్రామానికి చెందిన దర్శనం సరస్వతి భర్త సంపత్ వయసు 36 సంవత్సరాలు, గారు పీఎస్ కి వచ్చి ఇచ్చిన దరఖాస్తు ఏమనగా గత ఆరు సంవత్సరాల నుండి ఫిర్యాది భర్త అయినటువంటి దర్శనం సంపత్ తండ్రి పెంటయ్య వయసు 42 సంవత్సరాలు మూర్ఛ ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు కరీంనగర్ ఆస్పత్రిలో చూపించిన గాని అతనికి ఆరోగ్యం కుదుటపడలేదు గత కొద్ది రోజులుగా మూర్ఛ వ్యాధితో బాధపడుతూ అప్పుడప్పుడు మూర్ఛ వ్యాధితో కింద పడుతుండేవాడు గత కొద్ది రోజుల నుండి ఆస్పత్రిలో చూపించుకున్న మూర్ఛ వ్యాధి తగ్గడం లేదని ఇంట్లో వారికి చెబుతూ బాధపడుతుంటే తేదీ 20. 12. 20 24 నాడు ఉదయం 9 గంటలకు సరస్వతి రోజు మాదిరిగా కూలీ పనికి వెళ్ళింది ఆ సమయంలో తన భర్త ఒక్కడే ఇంట్లో ఉన్నాడని తిరిగి సాయంత్రం ఏడున్నర గంటలకు దర్శనం సరస్వతి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తర్వాత లోపటి నుండి గడియ పెట్టి ఉన్నదని వెంటనే చుట్టుపక్కల గల వారిని పిలిచి వారి సహాయంతో బలవంతంగా డోర్ తెరువగా ఇంట్లో తన భర్త సంపత్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు, అయితే సంపత్ గత కొద్ది కాలంగా మూర్ఛ ఫిట్స్ వ్యాధితో బాధపడుతూ ఎన్ని ఆస్పత్రిలో చూపించిన తగ్గడం లేదని తీవ్ర మనస్థాపానికి గురై ఉరివేసుకొని చనిపోయినాడు మరియు వీరికి ఇద్దరు కొడుకులు, రామ్ చరణ్, 16 స%శీ%వత్సరాలు, రంజిత్, 13 సంవత్సరాలు,ఒక కూతురు అక్షయ, 12 సంవత్సరాలు, సంతానం కలరు, అని దర్శనం సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరిచి పరిశోధన ప్రారంభించిన ములుగు ఎస్సై సిహెచ్ విజయ్ కుమార్,

# చాపల వేటకు వెళ్లి కొండపోచమ్మ కెనాల్ లో మామ అల్లుడు గల్లంతు

## శ్లోకసముద్రంలో కుటుంబ సభ్యులు బంధువులు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: చాపల వేటకు వెళ్లి కొండపోచమ్మ కెనాల్ కాలువలో మామ అల్లుడు మృతి. ఈసంఘటన కుకునూరు పల్లి మండల పరిధిలోని మంగోలు గ్రామ శివారులో మల్లన్నసాగర్ కెనాల్ వద్ద శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గొడుగు శివకుమార్ తండ్రి రాజయ్య, (30)స భార్య ఒక కుమారుడు నివాసం కుకునూరు పల్లి మరియు గజ్వేల్ ఆర్ఎన్ఆర్ కాలనీ, గడ్డం కిష్టయ్య (50)స కూతురు నివాసం రాపోలు మండలం ఎలికట్టు గ్రామాం వీరిద్దరూ శుక్రవారం ఇంటి నుండి నాలుగు గంటల ప్రాంతంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ క్రెస్ట్ గేట్ల వద్ద చాపల వేటకు వెళ్లిన మామ అల్లుడు ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. శనివారం రాత్రి కుటుంబ సభ్యులు శివకుమార్ కిష్టయ్య లకు ఎన్ని సార్లు ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయలేదు కుటుంబ సభ్యులు బంధువులు శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో బట్టలు మోటార్ సైకిల్ చెప్పులు ఆడవాళు గా గుర్తించడం జరిగింది. కుకునూరు పల్లి పోలీసులకు సంప్రదించగా ఎస్ఐ. శ్రీనివాస్ హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఇద్దరి మృతదేహాలను వెలికి తీసి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆపగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట మండల్ మునిగేపల్లి గ్రామానికి చెందిన సత్యమ్మ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 30,000 రూపాయల చెక్కును శనివారం కుమారుడు పుట్టి కాశీరాం కి అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి మాజీ సర్పంచ్ నవబ్ పటేల్ నాయకులు మన్నె లింగం కుక్కల గంగారం మచ్కూరి అల్లమయ్య సాయిలు తదితరులు పాల్గొన్నారు